

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్





నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

సోమవారం, ఫిబ్రవరి 23, 2026 | పేజీలు: 5


## ప్రభుత్వాలు మారాయి... నిర్వాసితుల బ్రతుకులు

# మారలేదు!

**ఇళ్లు భూములు కోల్పోయాం... ఉద్యోగాల కోసం పడరాన్ని పాట్లు !**
**ఎన్టీఆర్ ఇచ్చిన హామీకి నేటికీ న్యాయం లేదు!**
**అనేక దేవుళ్లకు మొక్కినమొక్కులు చెల్లించాం...**
**నిర్వాసితులహక్కులు మాత్రం దక్కలేదు!**
**జీఓ 98 అమలు చేయండి శ్రీశైలం నిర్వాసితులను ఆదుకునే నాదుడే లేడా**
**40 ఏళ్ల నిరీక్షణకు ముగింపు ఎప్పుడు?**
**ఇప్పటికైనా నిర్వాసితుల పైన చొరవ తీసుకోండి**
**మంత్రి జూపల్లి కృష్ణారావుకు నిర్వాసితుల ఆవేదనలు**



**కొల్లాపూర్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి**

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ బంగారం లాంటి ఇళ్లు, పంటపొలాలు, జీవనాధారమైన భూములు అన్నింటినీ త్యాగం చేసిన నిర్వాసితులు నేటికీ ఉద్యోగాల కోసం పడరాన్ని పాటలు పాడుతూ పాలకుల దృష్టిని ఆకర్షించేందుకు పోరాటం చేయాల్సిన పరిస్థితి దురదృష్టకరమని చెప్పాలి. దాదాపు 40 సంవత్సరాలు గడిచిపోయినా ప్రభుత్వాలు మారాయి, పాలకులు మారారు గానీ నిర్వాసితుల జీవితాల్లో మాత్రం మార్పు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జటప్రోల్‌లో జీఓ నెంబర్ 98ను విడుదల చేసి నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ, ఆ జీఓ అమలు మాత్రం నేటి వరకు జరగకపోవడం తీవ్ర అన్యాయమని నిర్వాసితులు వాపోతున్నారు. అనేక మొక్కులు చెల్లించి దేవుడిపై నమ్మకం పెట్టుకున్న తమకు, పాలకులపై పెట్టుకున్న నమ్మకం మాత్రం ప్రతి ప్రభుత్వంతో దెబ్బతింటోందని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి, ముఖ్యంగా మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకుని జీఓ 98 ప్రకారం నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించి నాలుగు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలకాలని నిర్వాసితులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి జటప్రోలు గ్రామంలో బహిరంగ సభలో స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు అద్వారంలో శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో అమలు చేసి ఉద్యోగాలు అందరికీ సమానంగా వచ్చే విధంగా చూస్తామని నిర్వాసితులకు బహిరంగ సభలో భరోసా ఇచ్చారు. నాటినుండి నేటి వరకు ఇచ్చిన మాట కాకులు ఎత్తకపోయాయి, ఆ తర్వాత కొద్ది నెలల కిందట మళ్లీ మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో 98 జీవో నిర్వాసితులు మంత్రి జూపల్లి కృష్ణా రావుగా పూర్ వకం వారి బాధలను విన్నపించుకున్నారు. అక్కడ మంత్రి జూపల్లి కృష్ణారావు దిశల నిర్వాసితులకు గద్వాల జిల్లా వనపర్తి జిల్లా నాగర్కర్నూల్ జిల్లా లో ఉన్న కలెక్టర్లను సమక్షించి 98 జీవో విషయం పైన ముగ్గురు కలెక్టర్లు కూర్చొని వివరించాలని కలెక్టర్లకు నేను ఆదేశాలు జారీ చేశాను. నాటి నుండి నేటి వరకు మీరు జాబుకు అప్లై చేసుకున్న అప్లికేషన్ ఫారాలను పరిశీలన చేసిన తర్వాత కలెక్టర్లు మీకు ఎవరెవరికి ఎక్కడ ఎక్కడ జాబులు ఇవ్వాలి లేక నష్టపరిహారాలు చెల్లించాలా అనే అంశాల పైన కలెక్టర్లు చాలా తీశారు ప్రభుత్వాలకు నివేదికలు పంపారు అన్న విషయము మంత్రి కార్యాలయంలో నిర్వాసితులకు క్లారిటీగా వివరించారు. 98 జీవో నిర్వాసితులు 2000 మంది అప్లికేషన్ చేయగా అందులో ఏజీ బారైనా వాళ్లు కొంతమంది ఏజీ ఉన్నవాళ్లు కొంతమంది ఉండగా వారికి దిశల వారీగా ఏజీ ఉన్న వాళ్లకు ఉద్యోగము వయసు అయిపోయిన వారికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం కింద గవర్నమెంట్ కల్పిస్తాదని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వాసితులకు వివరించారు. రాజకీయాలు వచ్చినప్పుడు మాత్రమే 98 జీవో నిర్వాసితుల గురించి ఆలోచన చేసే ప్రజాప్రతినిధులు పాలకులు అని 19 జీవో నిర్వాసితులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు 2000 మంది శ్రీశైలం నిర్వాసితుల పైన ప్రభుత్వానికి తమ లెటర్ ద్వారా తెలియపరిస్తే తక్షణమే మీకు జాబులు కల్పిస్తామని హైదరాబాదులో ఉన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లు వివరించారు. అక్కడికి శ్రీశైలం నిర్వాసితులు కొంతమంది ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లను నిర్వాసితుల ఉద్యోగం విషయాల పైన కలిసిన నిర్వాసితులకు చెప్పడం జరిగింది. ఇప్పటికైనా శ్రీశైలం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని నిర్వాసితులు కోరడమైనది.



# సముద్రంలో వారధి కట్టిన ఇంజనీర్లు



**ఆనాడు లంకలో సీతను**
**తీసుకురావడానికి**
**సముద్రంలో వారధి కట్టిన వానరాలు**
**నేడు సముద్రంలో ఐ టెన్షన్ టవర్స్**
**వైర్లను లాగడానికి**
**సముద్రంలో డ్రమ్ముల తెప్పను తయారు**
**చేయించిన ఇంజనీర్లు**
**డ్రమ్ముల తెప్పతో హై టెన్షన్ టవర్**
**వైర్లును లాగుతున్న దృశ్యం**

**కొల్లాపూర్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మంచాలకట్ట గ్రామం కృష్ణా నది దగ్గర హై టెన్షన్ టవర్ తీగల పనులు జరగడానికి యువతల నుండి అవతలికి మధ్యన సముద్రము ఉన్నది. అనంతరం తెలంగాణకు రాయలసీమకు మధ్యలో సముద్రము ఉన్నది హై టెన్షన్ కరెంటు వైర్లును తెలంగాణ ప్రాంతం నుండి రాయలసీమ ప్రాంతానికి తీసుకుపోవడానికి మధ్యలో సముద్రము ఉన్నది. కాబట్టి సముద్రంలో హై టెన్షన్ టవర్ల పైన వైర్లు లాగడానికి సోర్సెస్ లేనందుకు ఇంజనీర్లుల ప్లానులతో డ్రమ్ములను తెప్ప మాదిరిగా తయారు చేయించి సముద్రంలో వేసి తెప్పపై నుంచి హై టెన్షన్ టవర్ వైర్లు లాగుతున్న దృశ్యం. హై టెన్షన్ వైర్లుకు సంబంధించిన మెటీరియల్ ను పడవ సహాయంతో డ్రమ్ములతో తయారు చేసిన తెప్ప దగ్గరికి మెటీరియల్ చేరుస్తున్న దృశ్యం. ఇలా సముద్రంలో ఐ టెన్షన్ టవర్ తీగల పనులు జరుగుతున్నాయి,

# ఏపీకి మేం సహకరిస్తున్నామా?

నీళ్లపై చౌకబారు
ఆరోపణలు చేయొద్దు
తెలంగాణ ప్రజల
ఓట్లతో గెలిచినవారు
అలాంటి పనిచేస్తారా?:
రేవంత్‌రెడ్డి



# ఏపీకి మేం సహకరిస్తున్నామా?

### నీళ్లపై చౌకబారు ఆరోపణలు చేయొద్దు

### తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచినవారు అలాంటి పనిచేస్తారా?: రేవంత్‌రెడ్డి

వరంగల్/హైదరాబాద్, ఫిబ్రవరి 22 : నీళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తోందన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఖండించారు. ప్రజా జీవితంలో ఉండి తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన వారెవరైనా ఆ పని చేస్తారా అని నిలదీశారు. ఏపీ నుంచి వలసవచ్చి ఇక్కడ సెటిలైన వ్యక్తులైనా సహకరిస్తారా అని ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలతో ప్రయోజనం ఉం డదన్నారు. ఆ రాష్ట్రంలోని ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో దేవాదుల ప్రాజెక్టును సందర్శించాక ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరి జలాలపైనే గాక కృష్ణా జలాలపైనా అనేక అపోహలు కల్పిస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రానికి నీటిని తరలించడానికి తాము సహకరిస్తున్నామని అంటున్నారని తప్పుబట్టారు. 'కృష్ణా జలాలపై శాసనసభలోనే పూర్తి స్థాయి చర్చ చేపట్టాం. బహిరంగ సభలు పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలివ్వడం వద్దు. ఉమ్మడి రాష్ట్రంలో ఏం జరిగింది.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో హరీశ్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగింది.. రెండేళ్లుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో చర్చించేందుకు అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నాం. కృష్ణా జలాలకు సంబంధించిన అంశాలపై మొన్నటి సభలో వివరణ ఇచ్చాం. మీ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి మాపై ఆరోపణలు చేయడం సబబు కాదు. మీరు తప్పు చేశారా లేదా అన్నది ప్రజలు గుర్తించారు.. శిక్షించారు. గోదావరి జలాలపై సభలో కూర్చుని చర్చ చేద్దాం. మేం ఏదైనా సవరించుకోవాల్సి ఉంటే అందుకు అభ్యంతరం లేదు' అని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి ఉపయోగపడే మంచి పుస్తకాలు చదవాలని, చిన జీయర్‌స్వామి సూక్తులు, మంచి ప్రవచనాలు వినాలని సూచించారు. అంతేతప్ప ప్రజలపై విషం కక్కవద్దని.. తమ వారసత్వ ఆస్తిని ఎవరో కొల్లగొట్టారన్నట్లుగా కడుపులో బాధ పెట్టుకుంటే ఆరోగ్యం దెబ్బతింటుందని రేవంత్ వ్యాఖ్యానించారు.



# బీసీలకు 80శాతం సబ్సిడీతో 20లక్షల రుణమివ్వాలి

### ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



బర్కత్‌పుర, ఫిబ్రవరి 22: బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్కో బీసీ కుటుంబానికి 80శాతం సబ్సిడీతో రూ.20లక్షల రుణాలు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 23న జరిగే క్యాబినెట్ సమావేశంలో రుణాలపై నిర్ణయం తీసుకోవాలని, వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. బీసీ కార్పొరేషన్‌కు రూ.13 వేల కోట్లు, 21 బీసీ కులాల ఫెడరేషన్లకు రూ.8 వేల కోట్లు కేటాయించాలన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రూ.8,500 కోట్లు తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌కుమార్ అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ల సతీష్ సమన్వయంతో కోర్‌కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. వచ్చే బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ.25 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

### గోల్డ్ రేట్.. ఈ వారం రూ.1.6 లక్షల మార్కును దాటే ఛాన్స్

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం స్పాట్ ధర రూ.1,59,570గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,45,990. కిలో వెండి ధర రూ.2,89,900ల వద్ద తచ్చాడుతోంది (+శీశ్రీస, రాఅశ్రీజవతీ =ఫ్వం ఖీవఎ 23).

భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో బంగారం ధర ఈ వారం రూ.1.6 లక్షల మార్కు, వెండి ధర రూ.3 లక్షల మార్కును దాటే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. స్వల్ప దిద్దుబాట్లు ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా చూస్తే పసిడి, వెండి ధరల్లో పెరుగుదల తప్పదని చెబుతున్నాయి.

ప్రధాన నగరాల్లో 10 గ్రాముల పసిడి (24కే, 22కే) ధరలు

చెన్నై: ?1,60,140; ?1,46,790
ముంబై: ?1,59,270; ?1,45,990
ఢిల్లీ: ?1,59,420; ?1,46,140
కోల్‌కతా: ?1,59,270; 1,45,990
బెంగళూరు: ?1,59,270; 1,45,990
హైదరాబాద్: ?1,59,270; ?1,45,990

విజయవాడ: ?1,59,270; ?1,45,990

కేరళ: ?1,59,270; ?1,45,990
పుణె: ?1,59,270; ?1,45,990
వడోదరా: ?1,59,320; 1,46,040
అహ్మదాబాద్: ?1,59,320; 1,46,040

కిలో వెండి ధరలు

చెన్నై: ?2,89,900
ముంబై: ?2,74,900
ఢిల్లీ: ?2,74,900
కోల్‌కతా: ?2,74,900
బెంగళూరు: ?2,74,900
హైదరాబాద్: ?2,89,900
విజయవాడ: ?2,89,900
కేరళ: ?2,89,900
పుణె: ?2,74,900
వడోదరా: ?2,74,900
అహ్మదాబాద్: ?2,74,900

# నిష్పక్ష విచారణతో నిందితులను శిక్షించాలి

### బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్




నాగర్ కర్నూల్  నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో దాడి చేసి చిన్నారి మృతికి కారణమైన నిందితులను అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే డిజిపి కార్యాలయాన్ని ముట్టడించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు ఆదివారం కుమ్మెరలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధితులకు న్యాయం చేయాలని డీఎస్పీ శ్రీనివాస్ ను డిమాండ్ చేసిన అనంతరం సాయంత్రం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన గణేష్ కుటుంబం పై దాడి చేసిన దోషులను శిక్షించాలని దాడిలాంటి సంఘటన సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. జిల్లా యంత్రాంగ వైఫల్యం వల్లే ఇలాంటి సంఘటన చోటుచేసుకుందని గ్రామానికి చెందిన సర్పంచి తో పాటు పలువురు వ్యక్తులు ప్రశ్నించాడనే నేపంతో గణేశ్ ను గంటల కొద్ది రూములోని బంధించి దాడి చేయడం దాడి చేయొద్దంటూ బ్రతిమాలా ఎందుకు వెళ్లిన కుటుంబ సభ్యులను తోసి వేయడం ద్వారా రెండు నెలల చిన్నారి మృతి చెందిన సంఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పోలీసులను కోరారు. దోషులను శిక్షించాలని బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ చిన్నారి హత్య ముమ్మాటికి డబ్బు హత్య అని దర్శనానికి వెళ్లే భక్తులను డబ్బులు వసూలు చేయడానికి తట్టుకోలేక ప్రశ్నించిన గణేష్ కుటుంబం పై గ్రామానికి చెందిన కొందరు దాడి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తూ బెదిరింపులకు పాల్పడిన కాకుండా హత్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ఆలయంలో దర్శనానికి డబ్బులు వసూలు చేయడం సరికాదని గ్రామాలలో పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దోచుకుంటున్నారని అన్నారు. డి.ఎస్.పి నిందితులకు కొమ్ము కాయకుండా స్వయంగా విచారణ జరిపించాలని కోరారు. హత్య చేసిన నిందితులు కొందరు ఇంకా దొరకడం లేదని పేర్కొనడం పోలీసుల వైఫల్యానికి నిదర్శనం వెంటనే వారందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులకు న్యాయం చేయకపోతే బిసి మహిళా కమిషన్లతో పాటు మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని డిజిపి కార్యాలయం ముందు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు ప్రతి ఒక్కరూ కండించాలని కోరారు ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రం గౌడ్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ నాయకులు రాష్ట్ర ఓబీసీ నాయకులు మల్లెకేడి లక్ష్మణ్  నారాయణ చారి, సాయికిరణ్ వెంకటేష్, భూషయ్య, యాదగిరి రావు, సురేందర్ గౌడ్, రంజిత్,తదితరులు పాల్గొన్నారునీళ్లపై చౌకబారు ఆరోపణలు చేయొద్దు

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన అధికారులు

**-గురుకుల ఎగ్జామ్ పేపర్ ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం**
**-విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన**
**-నిర్లక్ష్యం చేసిన అధికారులను కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలి**





గద్వాల (ప్రజా జ్యోతీ) ఫిబ్రవరి 22:గురుకుల పరీక్ష నిర్వహించడంలో విఫలమైన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,బాలురు మర్లబీడు కేటి దొడ్డి సంబంధిత అధికారులను కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలి అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు. ఆదివారం తెలంగాణ రాష్ట్రమంత గురుకుల పాఠశాల ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహణలో మహాత్మ జ్యోతిరావు పూలే మార్లబీడు కేటు దొడ్డి మండలం బాయ్స్ హాస్టల్ లో ఉదయం10:00 గంటలకు రావాల్సిన క్వశ్చన్ పేపర్ మధ్యానం 1:30 నిమిషాలకు రావడంజరిగింది.ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు ఆకలి దప్పులతో పడిగాపులు కాస్తూ హాస్టల్ దగ్గరే ధర్నా.క్యూస్షన్ పేపర్ మధ్యాహ్నం1:30 నిమిషాలకు రావడం ఏమిటి ఇదంతా విద్యార్థుల భవిష్యత్తుపై ఆటలాడిన అధికారులు. నిర్లక్ష్యానికి కారణమైన అధికారులను జిల్లా కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలి.విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## గౌడ ఉద్యమ సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం





**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 22ప్రజా జ్యోతి**

జైగౌడ ఉద్యమసంఘ జిల్లా మహిళ అధ్యక్షురాలు
సోమ ప్రగతి గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన గౌడ కౌన్సిలర్లకు ఆదివారం జై గౌడ జిల్లా ఉద్యమ
సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్రఉద్యమ అధ్యక్షుడు గుండ్రాతి నారాయణ గౌడ్హాజరై కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ కులస్తులు అన్ని విభాగాలలో ప్రాతినిధ్యం వహించాలని,ప్రజలకు మెరుగైన సేవలందించుటకు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.జైగౌడ నాగర్ కర్నూల్ జిల్లా ఉద్యమ మహిళ అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువలో చేర్చుటకు గౌడ కులస్తుడు రాజకీయ,ఆర్థిక,ఉద్యోగ సంక్షేమ విభాగాలలో ముందుండాలని కోరారు.నాగర్ కర్నూల్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన19వ,వార్డుకౌన్సిలర్ కాటా గౌని సునీత శ్రీనివాస్ గౌడ్ ను,మూడో వార్డు నుండిన ఎంపికైన వసంత సంతోష్ గౌడ్ ను 9వ, వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన సుంకరి అలివేల,రాజేష్ గౌడ్ నుపూలమాలలు,శాలువలతో ఘనంగా చేశారు. పట్టణప్రజలకు ఎప్పుడుసన్మానం అందుబాటులో ఉండి ప్రజాసేవలో నూతన కౌన్సిలర్లు7799 ముందుండాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.
ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ యూత్ అధ్యక్షులు కటగౌని హరీష్ గౌడ్,ప్రసాద్,గోపి,సింగారి జ్యోతి గౌడ్,పలుస నిర్మల గౌడ్,గుండ్రాతి సత్యం గౌడ్,కల్పన,సువర్ణ,నిర్మల,యశోద,విద్య,
సుమతమ్మ,పుష్ప,శోభ,హేమలత,కవిత,పద్మ,స్రవంతి గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పిటిసి బాలకిష్టయ్యకు నివాళులు

**-బాధిత కుటుంబాలకు మంత్రి జూపల్లి పరామర్శ**







**చిన్నంబావి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో వెల్లటూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి పరమళ్ళ బాలకిష్టయ్య ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదే గ్రామానికి చెందిన ఆకుల నరసింహ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి, వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం నింపారు. అలాగే మినుము పంటకు పురుగుల మందు పిచికారీ చేసిన అనంతరం శ్వాస సంబంధిత ఇబ్బందులతో మృతిచెందిన మల్లేశ్వరి కుటుంబాన్ని కూడా మంత్రి పరామర్శించారు.అనంతరం చిన్నమారు గ్రామానికి చెందిన యువకుడు పింజరి బాలపీర్ (35) గుండెపోటుతో మృతిచెందిన ఘటనపై వారి నివాసానికి వెళ్లిన మంత్రి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా వెల్లటూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ చేశారు. గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిన్నంబావి మండల కేంద్రంలో వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ ద్వారా మంజూరైన మోటార్ బైకులను లబ్ధిదారులకు అందజేశారు. పక్క మండలమైన వీపనగండ్లకు మంజూరైన మోటార్ బైకులను కూడా మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుమ్మెర జాతర ఘటనపై బీఎస్పీ భగ్గుమంది

**-చిన్నారి మృతికి బాధ్యుల అరెస్టు చేయాలి: మునిస్వామి**

చిన్నంబావి,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర జాతరలో చోటుచేసుకున్న చిన్నారి మృతి ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని బీఎస్పీ కొల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ మునిస్వామి డిమాండ్ చేశారు.జాతరలో చిన్నారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్న మునిస్వామి, బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలో ఇంకా వేళ్లూనుకున్న మనువాద కుల వివక్ష భావజాలమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని విమర్శించారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ పరిహారం ప్రకటించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. నిందితులను కాపాడేందుకు యత్నిస్తే పార్టీ తరపున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# చిన్నారి హత్య... డబ్బుతో ముడిపడి ఉంది

## చిన్నారి మృతికి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలి

### --- ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే డిజిపి కార్యాలయాన్ని ముట్టడిస్తారు

### -- ఆలయాల వద్ద ఘటన అమానుషం

### -- ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో దాడి చేసి, చిన్నారి మృతికి కారణమైన నిందితులను అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే.. డిజిపి కార్యాలయాన్ని ముట్టడించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు ఆదివారం కుమ్మెరలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధితులకు న్యాయం చేయాలని డీఎస్పీ శ్రీనివాస్ ను డిమాండ్ చేసిన అనంతరం సాయంత్రం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన గణేష్ కుటుంబం పై దాడి చేసిన దోషులను శిక్షించాలని దాడిలాంటి సంఘటన సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. జిల్లా యంత్రాంగ వైఫల్యం వల్లే ఇలాంటి సంఘటన చోటుచేసుకుందని గ్రామానికి చెందిన సర్పంచి తో పాటు పలువురు వ్యక్తులు ప్రశ్నించాడనే నేపంతో గణేశ్ ను గంటల కొద్ది రూములోని బంధించి దాడి చేయడం దాడి చేయొద్దంటూ, అడగడానికి వెళ్లిన కుటుంబ సభ్యులను తోసి వేయడం ద్వారా రెండు నెలల చిన్నారి మృతి చెందిన సంఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పోలీసులను కోరారు. చిన్నారి మృతి డబ్బుతో ముడిపడి ఉందన్నారు. దోషులను శిక్షించాలని బాధిత కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ చిన్నారి హత్య ముమ్మాటికి డబ్బు హత్య అని దర్శనానికి వెళ్లే భక్తులను డబ్బులు వసూలు చేయడానికి తట్టుకోలేక ప్రశ్నించిన గణేష్ కుటుంబం పై గ్రామానికి చెందిన కొందరు దాడి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తూ బెదిరింపులకు పాల్పడిన కాకుండా హత్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ఆలయంలో దర్శనానికి డబ్బులు వసూలు చేయడం సరికాదని గ్రామాలలో పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దోచుకుంటున్నారని అన్నారు. డి.ఎస్.పి నిందితులకు కొమ్ము కాయకుండా స్వయంగా విచారణ జరిపించాలని కోరారు. హత్య చేసిన నిందితులు కొందరు ఇంకా దొరకడం లేదని పేర్కొనడం పోలీసుల వైఫల్యానికి నిదర్శనం వెంటనే వారందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులకు న్యాయం చేయకపోతే బిసి మహిళా కమిషన్లతో పాటు మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని డిజిపి కార్యాలయం ముందు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు ప్రతి ఒక్కరూ కండించాలని కోరారు ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రం గౌడ్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ నాయకులు రాష్ట్ర ఓబీసీ నాయకులు మల్లెకేడి లక్ష్మణ్ నారాయణ చారి, సాయికిరణ్ వెంకటేష్, భూషయ్య, యాదగిరి రావు, సురేందర్ గౌడ్, రంజిత్,తదితరులు పాల్గొన్నారు

# "ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన ధ్యేయం

### -అదనపు బాధ్యతలు స్వీకరించారు.డి. రత్నమయ్య

### -108 అంబులెన్స్ సేవలు నిరంతరం




వనపర్తి జిల్లాలో 108 అంబులెన్స్ సేవల డిస్ట్రిక్ట్ మేనేజర్‌గా డి. రత్నమయ్య అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యంగా 24 గంటల పాటు నిరంతరంగా అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఒక్క నిమిషం కూడా అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, జీవీకే ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 మరియు 102 అంబులెన్స్ సేవలు వేగవంతంగా స్పందించేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫోన్ కాల్ వచ్చిన వెంటనే అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకునేలా సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.సేవల నాణ్యత మరింత మెరుగుపడేలా పైలెట్ , ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లకు నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, అంబులెన్సుల్లో అవసరమైన వైద్య పరికరాలు, మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా సమానంగా అత్యవసర వైద్య సేవలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.ప్రసూతి కేసులు, రోడ్డు ప్రమాదాలు, గుండె సంబంధిత సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా 108 లేదా 102 నంబర్లకు కాల్ చేసి అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని డి. రత్నమయ్య కోరారు. ప్రజల సహకారంతోనే ఈ సేవలు మరింత ప్రభావవంతంగా అమలవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో బోరెల్లి రమేష్ గత ఆరు సంవత్సరాల నుంచి భార్యా పిల్లలను విడిచి జీవిస్తున్నాడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కే రాణి అన్నారు మృతుడు కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబానికి దూరంగా ఉన్నారని అన్నారు ఈ క్రమంలో జీవితం పై విరక్తి చెంది శనివారం రాత్రి తన ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు తండ్రి నాగశేషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె రాణి అన్నారు.

## బార్గాహ్ ఖతాలియా కొలం పల్లి లో నెలసరి హల్కా-ఏ-జిక్ర్ సందర్భంగా ఆల్ ఇండియా సూఫీ సజ్జాదా నషీన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహణ




**నారాయణపేట్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** బార్గాహ్ ఖతాలియా కొలం పల్లి లో నెలసరి హల్కా-ఏ-జిక్ర్ వ దర్స్-ఏ-తాలీమాత్ సిల్సిలా జలాలియా కార్యక్రమం సందర్భంగా ఆల్ ఇండియా సూఫీ సజ్జాదా నషీన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా సూఫీ సజ్జాదా నషీన్ కౌన్సిల్ చైర్మన్, హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ అజ్మీర్ షరీఫ్ జనషీన్, దీవాన్ వ సజ్జాదా నషీన్ సయ్యద్ నసీరుద్దీన్ చిష్తీ ఆధ్వర్యం వహించగా, బార్గాహ్ ఖతాలియా కొలం పల్లి సజ్జాదా నషీన్ వ తెలంగాణ ఇంచార్జ్ మఖ్దూమ్ ఖ్వాజా సయ్యద్ షా జలాల్ హుసైని అష్రఫీ జలాలి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మౌలానా సయ్యద్ అహ్మద్ హుసైని అష్రఫీ జలాలి (జనషీన్ సజ్జాదా) మాట్లాడుతూ, పవిత్ర రమజాన్ మాసం ముస్లింలకు అత్యంత బరకత్ కలిగినదని, ఈ నెలలో ఉపవాసాలు పాటిస్తూ భక్తి, ప్రార్థనల్లో నిమగ్నమవ్వాలని సూచించారు. కార్యక్రమం ఖురాన్ పారాయణం, నాత్ షరీఫ్ తో ప్రారంభమైంది. మురీదులు, ముతఖిదులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

బార్గాహ్ ప్రాంగణంలో జరిగిన ఇఫ్తార్ విందులో నారాయణపేట్ వార్డు నం. 23 నుండి మూడోసారి శాందార విజయాన్ని సాధించిన నూతనంగా ఎన్నికైన మున్సిపల్ సభ్యుడు మహ్మద్ తఖీ చాంద్ అష్రఫీ జలాలి కి సజ్జాదా నషీన్ సయ్యద్ జలాల్ హుసైని అష్రఫీ జలాలి చేతుల మీదుగా అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సయ్యద్ దస్తగీర్ హుసైని, మహ్మద్ షఫీఈ చాంద్, సయ్యద్ యూనుస్ ఖాద్రీ, మహ్మద్ తాజుద్దీన్ కొలం పల్లి, మహ్మద్ జాఫర్ తాజ్, హాఫిజ్ జలాల్ అష్రఫీ, ఫజల్ అహ్మద్ కొలం పల్లి తదితరులు పాల్గొన్నారు



# నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన కుల అహంకార చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. నిందితులకు కఠిన శిక్షలు విధించాలి

**పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ సిద్దు**

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన కుల అహంకార చర్యలకు పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలని నారాయణపేట జిల్లా జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జరిగింది. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు, ప్రతాప్ సిద్దు జిల్లా కార్యాలయంలో,మాట్లాడుతూ టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించిన కారణం గా చాకలి కులస్తులు ఐన గణేష్, చంద్రకళ, మౌనిక ల పై అదే గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,మధు రెడ్డి ఈ రెడ్డి వర్గం అంతా...రాయలేని భాష తో బూతులు తిడుతూ.. దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేశారు, మరియు రెండు నెలల పసిబిడ్డని కాలు తో తన్ని చంపారు. ఈ రెడ్డిల దురహంకార సంఘటన ను ప్రగతిశీల యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అంతే కాకుండా నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. అట్లాగే నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ, కలెక్టర్ వెంటనే బాధితులకు భద్రత కల్పించి వారికి తగు నష్టపరిహారం చెల్లించడమే కాకుండా వారికి వైద్య చికిత్సలు అందేలాగా చేయాలని అన్నారు. ఈసంఘటన ముఖ్యమంత్రి జిల్లాలో జరిగి నాలుగు రోజులైనా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, తిరిగి బాధిత కుటుంబం పై కేసులు పెట్టి, అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తున్న పోలీసు వ్యవస్థ చర్యలు దుర్మార్గమైనవి. బాధ్యత రహితంగా వ్యవహరించిన స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహిస్తున్న సంబంధిత పోలీసు అధికారిని కూడా తక్షణమే



విధుల నుంచి తొలగించాలని అంతే కాకుండా వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా రేవంత్ రెడ్డి దీనిలో జోక్యం చేసుకొని నిందితులను వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# ఉత్కంఠభరితంగా సాగుతున్న కబడ్డీ పోటీలు



**ప్రీ క్వార్టర్ ఫైనల్లో అలవోక విజయంతో క్వార్టర్స్ చేరిన పేట జట్లు**

గత శుక్రవారం నుండి నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నువ్వానేనా అన్న స్థాయిలో జరుగుతున్నాయి.పోటీలు చివరి అంకంకు చేరుకున్నాయి.ఈరోజు క్రీడాకారులను స్థానిక సిఐ రాంలాల్,ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి లు పరిచయం చేసుకుని ఆటగాళ్లు ఆటలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయజట్టు లో చోటు సంపాదించి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి మంచిపేరు తీసుకొని రావాలని కోరారు.

ప్రీ క్వార్టర్ ఫైనల్స్ లో నారాయణపేట పురుషుల జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి కామారెడ్డి జిల్లా టీం పై 45-33 పోయింట్ల తేడాతో విజయం సాధించి క్వార్టర్స్ ఫైనల్స్ కు దూసుకెళ్లింది. అటు నారాయణపేట మహిళల జట్టు సిరిసిల్ల జిల్లా టీం పై జరిగిన మ్యాచ్ లో 42-15 పోయింట్ల భారీ తేడాతో విజయం సాధించి క్వార్టర్స్ లోకి దూసుకెళ్లింది.

క్వార్టర్ ఫైనల్ చేరిన జిల్లా జట్ల వివరాలు

పురుషుల విభాగంలో

నారాయణపేట, హన్మకొండ, మేడ్చల్,వనపర్తి,హైదరాబాద్, సంగారెడ్డి, గద్వాల్, రంగారెడ్డి





మహిళల విభాగంలో...

నారాయణపేట, రంగారెడ్డి, నాగర్ కర్నూలు, హైదరాబాద్, కొత్తగూడెం, కరీంనగర్, ఖమ్మం, గద్వాల్ జిల్లా జట్లు చేరుకున్నాయి

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి శెట్టి వెంకటేష్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి నారాయణపేట జిల్లాలోని పిడి లు గొడుగు నర్సిములు, రత్నయ్య,బాలరాజ్ గౌడ్,వెంకటప్ప,రామకృష్ణ రెడ్డి,రాకేష్,అనంత సేన,ఊసు రవి,శ్రీధర్ గౌడ్,సాయినాథ్,మౌలాలి,రాజేశ్వరి, పరంజ్యోతి,రాజశేఖర్, నర్సింహారెడ్డి, విష్ణువర్ధన్, ఈశ్వర్,నరేష్,రూప,స్వరూప,రేణుక,పర్వీన్ బేగం మిగితా పిఈటి లు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నరసింహ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలి.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.కామ్రేడ్ నరసింహ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉదృతం చేయాలని సిపిఎం నేతలు అన్నారు. ఆదివారం మతోన్మాద, నక్సలైట్ల దాడిలో అసువులు బాసిన కామ్రేడ్ నరసింహ 35వ వర్ధంతిని పురస్కరించుకొని వీపనగండ్ల మండల కేంద్రంలో కొవ్వతులతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు ఆది హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం కష్టజీవులు చేసిన పోరాటంలో ప్రజలను చైతన్యం చేసి అనేక పోరాటాలు నిర్వహించారని 1989లో జిల్లాలో ముమ్మరంగా భూ పోరాటాలు జరిగాయని విద్యార్థి సమస్యలకు పరిమితం కాకుండా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబలి కేంద్రాలను నిర్వహించి పేద వర్గాల ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పక్షాన నరసింహ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఆది, మండల కమిటీ సభ్యులు ఆశన్న, వెంకటయ్య, ఈశ్వర్, వెంకన్న గౌడ్, నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని చంపిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి



**నర్వ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లాలో అగ్రవర్ణాల గుడిలో దైవదర్శనానికి వెళ్లిన చిన్నారిని కావాలని కులవివక్షతో తొక్కేసి హతమార్చిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆదివారం నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు,. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు గుడిసె వెంకటయ్య, శరణప్పలు మాట్లాడుతూ, ఆ గ్రామములో జాతర ఉత్సవాల్లో కొనసాగుతుండగా జనం మధ్యలో దైవదర్శనానికి వెళ్లిన దళిత కులస్తులకు అమ్మాయి కూతురుని చిన్నారిని అక్కడే తొక్కిసలాటలో కొందరు అగ్రవర్ణాలు కావాలని చంపేశారని వారిని తక్షణమే ప్రభుత్వము చట్టపరంగా శిక్షించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు దండు అయ్యప్ప, పెద్దింటి ఆంజనేయులు కురుమూర్తి నరసింహులు, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు

# గుజరాత్ పై తెలంగాణ హాకీ జట్టు ఘనవిజయం

దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ లో తెలంగాణ జట్టు శుభారంభం చేసింది. ఆదివారం గుజరాత్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో తెలంగాణ 2--0 గోల్స్ తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది.మ్యాచ్ ప్రారంభం నుంచే తెలంగాణ ఆటగాళ్లు మైదానంలో దూకుడు ప్రదర్శించారు. అటాకింగ్‌తో పాటు రక్షణ విభాగంలోనూ పటిష్టంగా వ్యవహరిస్తూ గుజరాత్ జట్టుకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. మండల కేంద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న పి టి ఉపాధ్యాయుడు కెప్టెన్ మన్యం యాదవ్ ముందుండి జట్టును నడిపిస్తూ ఒక గోల్ సాధించగా, సాయి సుందర్ మరో గోల్ మలిచి విజయాన్ని ఖాయం చేశారు.సమన్వయంతో ఆడిన తెలంగాణ డిఫెండర్లు, గుజరాత్ జట్టు ఒక్క గోల్ కూడా చేయకుండా అడ్డుకోవడంలో సఫలమయ్యారు.ఈ ఘనవిజయం పట్ల రాష్ట్ర క్రీడల కార్యదర్శి వంశీధర్ రెడ్డి, సచివాలయ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జట్టు మేనేజర్ నరేష్ కుమార్, కోచ్ ఆనంద్‌తో పాటు ప్రతిభ చాటిన ఆటగాళ్లందరినీ వారు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే జోరును కొనసాగిస్తూ టోర్నీలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర కీర్తిని చాటాలని ఆకాంక్షించారు పెద్దమందడి జిల్లా పరిషత్ పాఠశాల పిటి ఉపాధ్యాయుడు మన్యం యాదవ్ యాదవ్ తెలిపారు